# అల్పజీవులు

'అలా చూస్తూ నిల్చున్నారేంరా? మంచి మాటలతో చెప్పితే వీళ్లు లేచే రకాలేనా? వూఁ- ఆ వున్న బొచ్చె బోషీ బయట పడేయండి. అరేయ్ ఎల్లాయ్, నీవా గుడిసెకప్పు పీకరా. ఒరేయ్ మల్లన్నా! నీవు గోడలు పడగొట్టరా — - ఏంవయ్యా రిజర్వు పోలీసాయనా, మిమ్మల్ని మున్సిపాలిటీవాళ్లు పంపింది ఈ గుడిసెలు కాళీచేయించటానికా, ఆళ్ళతో సరసాలాడటానికా.... ఊఁ ఊఁ, కానీయండి-' లింగయ్య తన అనుచరులకు ఆజ్ఞలను జారీ చేస్తూ ఆ గుడిసెలదగ్గర నానారభసా చేస్తున్నాడు.

ఆ గుడిసెల్లోవాళ్లు అరుస్తున్నారు. ఏడుస్తున్నారు. బండబూతులు తిట్టుతున్నారు. ఎన్ని చేస్తున్నా లింగయ్య పట్టించుకోవటంలేదే. వరుసపెట్టి ఆ గుడిసెలన్నిటిని పీకి పారేస్తున్నాడు.

ఆ గుడిసెలు కాలువగట్టుప్రక్క వరుసగా వున్నాయి. అవి చాలాకాలంగా అక్కడే వుంటున్నాయి. అందులో రకరకాల వ్యాపారాలు జరుగుతుంటాయి. మనుషుల్లోని వ్యసనాలు తీర్చటానికి (పెంచటానికి) అనువయిన సాధనాలన్నీ అక్కడ్నుంచే వుత్పత్తి అవుతుంటాయి. ఆ గుడిసెలు వున్న స్థలం మున్సిపాలిటీవాళ్ళది. ఆ గుడిసెలను కాళీ చేయించటానికి మున్సిపాలిటీవాళ్ళు లోగడ రెండు మూడు సారులు ప్రయత్నించారు. వాళ్ళ ప్రయత్నాలను మొదట్లో అవరోధించారు ఆ గుడిసెలవాళ్ళు. అవసరమయినవాళ్ళతో మంతనాలు జరిపారు; నెలసరి జీతాలు పెట్టారు....అంతే, ఆ గుడిసెలు అక్కడే వున్నాయి. ఆ గుడిసెలు నిర్వర్తించే వ్యాపారాలు సక్రమంగానే సాగుతూ వచ్చాయి. మున్సిపాలిటీవాళ్లు వాటిజోలికి పోలేదు.

పై అధికారుల దగ్గరనుండి తాఖీదులే వచ్చాయో, ప్రజలే ఆందోళన చేశారో, వాళ్ళమధ్యన, వీళ్ళమధ్యన వున్న కాంట్రాక్టులే రద్దయినాయో తెలియదుకాని మొత్తానికి ఒకవారం రోజులక్రితం, ఆ గుడిసెలన్నింటిని కాళీ చేయవల్సిందిగా మున్సిపాలిటీవాళ్లు నోటీసులు యిచ్చారు. ఆ నోటీసులను ఆ గుడిసెలవాళ్ళు ఖాతరు చేయలేదు. గుడిసెలను కాళీ చేయలేదు. అందుకని రిజర్వుపోలీసుల సహాయంతో ఇవాళ ఉదయం ఆ గుడిసెలను కాళీ చేయించటానికి మున్సిపాలిటీ మనుష్యులు వచ్చారు. మునిసిపాలిటీ దళాన్ని నడుపుతున్నది మునిసిపాలిటీ గుమాస్తా లింగయ్య. లింగయ్య ఘటికుడని, పుడుంపట్టుగాడని లింగయ్యను పంపారు.

లింగయ్య శివం ఎత్తినట్లు గంతులేస్తూ గుడిసెలన్నింటిని వరుసపెట్టి పీకించి పారేస్తున్నాడు.

....ములగచెట్టుకు వయ్యారంగా ఆనుకుని ఒక నల్లపిల్ల సిగరెట్టు కాలుస్తోంది. అటు వైపు పోతున్న ఒక కాళీరిక్షాను 'అరేయ్ రంగా-' అని పిలిచింది. రిక్షారంగడు రిక్షాను తెచ్చి ఆ నల్లపిల్ల దగ్గర ఆపాడు. ఇద్దరూ సరసా లాడుకొంటూ సరదాగా కబుర్లు చెప్పుకుంటున్నారు. ఆ నల్లపిల్ల ఎంత బాగుంది: సుందరంగా, గట్టిగావుంది; నిర్మలంగా, తీయగా నవ్వుతోంది... పట్టపగలు, అందరూ చూస్తుండగా, ఇంత పబ్లిక్కుగా, అంత దగ్గర దగ్గర నిలబడి సరసా లాడుకుంటున్న వాళ్లను చూడగానే లింగయ్యకు, అర్థరాత్రి దాటినా 'వుష్ - అమ్మాయి' అనే భార్య గుర్తుకు వచ్చింది. అసలు తనభార్య ఈ నల్లపిల్లంత తీయగా నవ్వగలుగుతుందా? ఎప్పుడు చూచినా చిర్రు బుర్రు లాడుతూంటుంది. ప్రతి దానికీ గయ్ గయ్‌న అరుస్తుంది. ఇవాళ ప్రొద్దుట మటుకు ప్రొద్దుట, పాలదానితో పోట్లాటపెట్టుకుంది. దానికి రెండు నెలల పాలబాకీ వుంది కాకుండా, పాలు నీళ్లలాగావున్నాయని దానితో వేసుకుంది. 'ఏమిటే ప్రొద్దుటే గొడవ?' అనేసరికి తనమీదకు లేచింది. ఆదెబ్బతో

హరిరామారావు



కాఫీనీళ్లకూడా పోసుకోకుండా బయల్దేరి వెళ్ళాడు. అసలు మొదట్నుంచి ఆ మనిషి తత్వమే అంత: దాని ధ్యాసంతా ఎప్పుడు చూచినా నగలమీద, చీరలమీద, ఆడంబరాలమీదే: తన డెబ్బైరూపాయల ఈమున్సిపాలిటీగుమస్తా జీతంతో, ఈ జీవితంలో తనవాళ్ళు ఎక్కడ్నుంచి తీసుకొని రాగలడు? — అసలు రోజులు గడవటమే కనాకష్టంగావుండె. ఇంటి అద్దె బకాయి, పాలదానిబాకీ, కిరాణాకొట్లో ఖాతా, బట్టల దుకాణంలో అరువు, నిరుడు దాని కాన్పుకు కొన్న మందులకు నల్లాచారి కొట్టులోలెక్క, (మళ్లీనెలతప్పిచచ్చిందంట!) అందినవరకు, లేవనేవరకు ఆఫీసులో అప్పులు .... తన డెబ్బై రూపాయల జీతంతో వీటన్నింటినీ, ఎలా, ఎప్పుడు, ఏ జీవితంలో తీర్చాలి: వీటన్నింటికీ తోడు రొమ్ములమీద కుంపటిలాగా పెళ్లికెదిగిన పెద్దపిల్ల. అదేమో, ప్రతిదానికీ ఎప్పుడూ తానొక జమిందారుల ఇంట్లో పుట్టాననుకుంటుంది. దానికి మాటిమాటికి 'నీవు జమిందార్ల యింట్లోకాదే పుట్టింది. డెబ్బై రూపాయల మున్సిపాలిటీ గుమస్తా

లింగయ్యగాడి కొంపలోనేతల్లీ! అని ...ర్తు చేయాలి....

ఎండలో కరుకుదనం ఎక్కువయింది. లింగయ్య బట్టతల చురుక్కుమంది. చం... లో వున్న చిరుగుల గొడుగును తెరి... సు. లింగయ్యకు కడుపులో కరకరలా... ం మొదలుపెట్టింది. ప్రొద్దుట్నుంచి ఒకగు...డు కాఫీనీళ్ళయినా త్రాగలేదు. దగ్గరలో...న్న ఏదన్నా హోటల్లో కాఫీ త్రాగుదామని, ...గర డబ్బులున్నాయేమోనని జేబులో చేయ...ట్టి చూసుకున్నాడు. కాళీజేబులు. విసుక్కున్నా...డు. ఒక్క అరగంటలో ఆ వరుసనున్న గ...సె లన్నీ కప్పులు లేచిపోయాయి. ...ర బంధాలు, కిటికీలు వూడలాగుతున్నా...రు. కొన్నింటిని మంచి స్ట్రాంగుగా కట్టా...రు. సిమెంటురాళ్ళు పేర్చి ఇంటిముందు అరు...లు కూడా కట్టారు. సొంతంగా సంపాది...న స్థలాల్లో కట్టుకున్నట్టు కట్టుకున్నారు. ...ని మనస్సులో అనుకున్నాడు లింగయ్య.

రాత్రి వ్యాపారంతో నలిగిపోయిన ...లు పమిటచెంగులు వెత్తిన కప్పుకుని రోడ్డు...ద కూర్చున్నారు. మున్సిపాలిటీవాళ్ళను, ...ళ్ళ తరఫున యమధర్మరాజులా గా వ...న లింగయ్యను కటికీతిట్లు తిట్టుతున్నారు. ...ళ్ళ మేస్త్రీని 'ఏ అమ్మా! ఇప్పుడు మనం ఎక...డి కెళ్లాలి?' అని అడుగుతున్నారు. ఒక ...వు పాటి ఆడది రోలుమీద కూర్చుని ...ట్ట త్రాగుతూ, 'కొత్త సినిమా హాలువక...న కాంతం కంపెనీకి కబురంపాను. కాశీలు...ఎ యంటే అడకే పోదాం—'అంది.

ఒక కొజ్జా లింగయ్యమీదకెళ్ళి ...బు... పొడిచి మరీ తిట్టుతున్నాడు. అక్కడ...న ఆడవాళ్ళందరూ నవ్వుతున్నారు. లింగ...య్య విసుక్కుంటున్నాడు.

కొంతమంది ఆడవాళ్ళు ఆమొండి గో...ల మధ్య తిరుగుతూ తమకు సంబంధిం...న సామానులు బయటకు చేర్చుకుంటున్నారు. గడకర్రలమీద ఆరేసిన చీరలను తీసుకుని మడతలు పెట్టుకుంటున్నారు.

ఒక త్రాగుబోతు, అయిన అల్లరి అవనే అయిందని, దొడ్లో నీళ్ళకుండల క్రింద పాతే సిన సారాసీసాలను త్రవ్వి బయటికి తీశాడు. గడగడా త్రాగి ఒక సీసా కాళీచేశాడు. ఇద్దరు ఆడవాళ్ళను, "రాయేసొయ్ త్రీ: రాయేమంగ: మందేసుకోండక! - గుడిసెలు కాళీ అయితే పాయెగాని ..." పిలిచి చెరోకాస్త పోశాడు. వాడికి బాగా కైపు ఎక్కినట్లుంది. వీధిలో డ్యాన్సు మొదలు పెట్టాడు. కొందరు రాత్రి మిగిలివున్న చద్దిబువ్వలను రోడ్డుప్రక్క కూర్చుని పిల్లలకు తినిపిస్తూ, తాముకూడా తింటున్నారు.

ఒక పడుచుపిల్ల గోడలో ఫిటప్ చేసిన అద్దంలో మొగం చూచుకుంటూ పాపిడి తీసుకుంటోంది. అవతలనుండి ఒక కూలీ గునపంతో గోడను ఒక పోటు పొడిచాడు. ఒక పెద్ద పెల్లవిరిగి పడింది. ఆ పడుచుపిల్ల 'మీ కాడెంతుందయ్యా అజం!' అని తిట్టి, త్రిప్పుకుంటూ. 'వదినే! కాస్తంత జెడెయ్యమ్మా -' అని రోడ్డుప్రక్క కూర్చున్న ఆడవాళ్ళదగ్గరకు వచ్చింది.

లింగయ్య, ఒక పచ్చడినూరే బండమీద గొడుగేసుకుని కూర్చున్నాడు. గుడిసెలన్నీ వరుసగా నేలమట్టం అవుతున్నాయి. తమతో పనిలేకపోయేసరికి వెంటవచ్చిన రిజర్వుపోలీసులు లింగయ్యతో చెప్పి స్టేషను కెళ్ళిపోయారు. లింగయ్యకు కాఫీనీళ్ళు లేక కళ్ళు బైర్లుకమ్ముతున్నాయి. రోడ్డుప్రక్క కూర్చున్న ఆడవాళ్ళ రోజూ వాడికగా వచ్చే సేమ్యా పాయసం వాడిదగ్గర సేమ్యాపాయసం త్రాగుతున్నారు. లింగయ్య పెదాలు తడుపుకున్నాడు. ఛీ ఛీ అనుకున్నాడు. కూలీలమీద కేకలు వేశాడు.

కాంతం కంపెనీకి కబురు తీసికెళ్ళినవాడు కాశీలున్నాయని కబురు తెచ్చాడు. ఆడవాళ్ళు రిక్షాలు మాట్లాడుకుని సామాను లెక్కించుకు పోతున్నారు. జనంసద్దు తగ్గిపోయింది. ఎక్కడివాళ్ళు అక్కడ పోయారు. పడుచుపిల్లలమీద మేస్త్రీ - ఆఖర్న రిక్షాలోవెళ్ళుతూ బడ్డీకొట్టు సత్యంతో, 'తమ్ముడూ, కనకం బందరునుండి వస్తది కాని, దాన్ని కొత్త హాలుదగ్గిర కాంతం కంపెనీకి రమ్మనిచెప్పు' అంది.

ఒక పిల్లి సంసారం, ఆ మొండిగోడల మధ్యనుండి పరుగెత్తుకుని వచ్చి ఎదురుగా వున్న మేడలోకి దూరింది.

ఎండ చిటపట లాడుతోంది. లింగయ్యకు కడుపులో ఆకలిమంటలు రేగుతున్నాయి. తొడుక్కున్న పాతకోటు చెమటకు తడిసి, వాసనేస్తోంది.

గుడిసెలన్నీ నేలమట్టం అయ్యాయి. ఇక పోతే నాలుగు విట్టాళ్ళతో వేసిన ఒక పెద్ద పాక తాలూకు మొండిగోడలు వున్నాయి. గోడలు బాగా స్ట్రాంగుగా వున్నాయి. ఆ పాకలో వ్యాపారం బాగా సాగుతుండేది. ఆ గుడిసెలన్నింటిలోకి ఎక్కువమంది ఆడవాళ్ళ దాంట్లోనే వుండేవాళ్ళు. ఆ వాడకట్టుకది క్లాసు కంపెనీ. చీకటి పడగానే సింగారించుకుని వరుసగా నిల్చుంటారు. ఆ దారిన వచ్చేపోయే వాళ్ళను రకరకాలుగా ఆహ్వానిస్తారు. కూలీలు గునపాలతో గోడను పగలకొట్టుతున్నారు. లింగయ్య నిల్చుని చూస్తున్నాడు.

అవతలవైపునుండి ఎల్లాయ్ పొడిచిన పోటుకు ఒక పెద్ద పెళ్ళ వూడి పడింది. దానితోపాటే ఒక మట్టిముంతకూడా పడింది. అలా పడటంలో ఆ ముంత పగిలిపోయింది. లోపల రూపాయినోట్లు కనిపిస్తున్నాయి; లింగయ్య చూశాడు. కూలీలను పిలుద్దామనుకున్నాడు. పిలవడం మానుకున్నాడు. కూలీ లంతా బయటి వైపునుండి గోడను పడగొట్టుతున్నారు. లింగయ్య లోపల వున్నాడు. ఎదురుగుండా ముంత. ముంతలో నోట్ల కట్ట. లింగయ్యకు వణుకు పుట్టింది. గుండె దడదడలాడింది. కళ్ళు బయర్లు కమ్ముతున్నాయి. నాలుగు వైపులా చూశాడు. కూలీలు ఎవళ్ళ పనిలో వాళ్ళు వున్నారు.

---

● ఒక యువతి తన స్నేహితురాలి పెళ్ళికి రాలేకపోయినందుకు విచారిస్తూ పెళ్ళికానుక ఒక పెద్ద ప్యాకెట్‌ను పోస్టులో పంపింది. "శోభనం గదిలో దీ...న్ని నువ్వు తప్పకుండా కట్టుకోవాలి. మీ ఆయన చాలా సంతోషిస్తారు" అని వుత్తరంకూడా రాసింది. పెళ్ళికూతురు ఆత్రంగా ప్యాకెట్ విప్పి చూసింది. అందులో ఏమీలేదు.

లింగయ్య రెండు అడుగులు ముందు కేశాడు. వంగాడు. చేయి చాపా . ఒక తొండ అటు పరుగెత్తింది. ంగయ్య ఏమీ తెలియనట్లు రెండడుగులు వె క్క వేసి మామూలుగా నిల్చున్నాడు....మళ్లీ ముంత వంక, ముంతలోని నోట్లకట్టవంక ూశాడు. వళ్ళంతా స్నానం చేసినట్లు చెమ లు దిగ జారుతున్నాయి. మళ్లీ కూలీలవంక ూశాడు. తనకూ, కూలీలకు మధ్యనున్న గో సగానికి సగం కూలిపోతోంది. వాళ్ళు డిచూస్తే గొడవ. భాగాలు పెట్టమంటారు. వ ళ్ళ ఏవో కబుర్లు చెప్పుకుంటూ పనిచేసుకుం న్నారు. తనవంక ఎవరూ చూడటంలేదు.... ంగయ్య ముందుకు వంగాడు. వణుకుతున్న చేతితో ముంతలోంచి నోట్లకట్ట బయటికి తీశాడు. కోటుజేబులోకి కుక్కాడు. మల్లన్న పొడిచిన పోటుకు ఒకవైపు గోడ పూ గా పడి పోయింది. బయటనున్న మల్లన్న కనిపిం చాడు. లోపలవున్న లింగయ్య బ టికి కని పించాడు. మల్లన్న పకపక వ్వాడు. లింగయ్య గుండెలు దడదడ ాడాయి. కంగారు వద్దాడు. అప్రయత్నం చేయి కోటుజేబుమీదకు వెళ్ళింది.

"ఎందుకురా, నవ్వుతున్నావు?" త్తిన త్తిగా అడిగాడు.

మల్లన్న మళ్లీ నవ్వాడు. "ఏంలే దొరా! ఎప్పుడన్నా ఈ యింటికొచ్చావురా ని ఎల్లి గాడు అడుగుతుంటే దానికి నవ్వొ స్నా."

లింగయ్య 'హమ్మయ్య' అను న్నాడు. తేలిగ్గా గాలి పీల్చాడు. కండువాతో మొగం తుడుచుకున్నాడు. లింగయ్యలో ర్యం పుట్టుకు వచ్చింది.

"అరేయ్ మల్లా! పనంతా అ నట్టేగా. నేను యింటికి పోయి స్నానం దీ చేసి ఆఫీసుకొస్తాను గాని, మీరు మీవ యిన తర్వాత నేరుగా ఆఫీసుకురాండి.' ని చెప్పి రోడ్డుమీదకు వచ్చాడు.

కాఫీ హోటలుకువెళ్ళి ఒక గ్లా మంచి నీళ్ళు గటగట గాడు. ఒక స్ట్రాంగు కాఫీకి ఆర్డరు యిచ్చాడు. నోట్లకట్ట యటకు తీసి డబ్బెంత వుందో లెక్కపెట్టు మనుకు న్నాడు. మళ్ళీ భయం వేసింది. సరన్నా. 'ఏయ్, నీకింత డబ్బు ఎక్కడిది?' అని అడి గితే? రేడియో వింటున్నట్లు నటిస్తూ, జేబులో చేయిపెట్టి లెక్కపెట్టాడు. పదమూడు కాగి తాలు లెక్కకు వచ్చాయి. మరి వాటిల్లో ఏవి ఏ నోటులో, మొత్తం ఎంతో తెలియటంలేదు. మళ్లీ లెక్కపెట్టాడు. ఈ సారి లెక్కకు ఇరవై ఆరు వస్తున్నాయి. కాఫీ వచ్చింది. రెండు గుక్కలు వేడి వేడి కాఫీ త్రాగేసరికి కాస్త ధైర్యంవచ్చింది. అంతకీ ఎవరన్నా నీకీ డబ్బు ఎక్కడిదని అడిగితే, కూలీలకు ఇవ్వ టానికి మున్సిపాలిటీవాళ్ళు యిచ్చారని బొంక వచ్చు ననుకున్నాడు.

మెల్లగా నోట్లకట్ట బయటికి తీశాడు. డ్రాయరు అడుక్క చేతులు పోనిచ్చి లెక్క పెట్టాడు. కోటు చెమటకు కాగితాలు చెమ్మ గిల్లాయి. ఒకదానికి ఒకటి అతుక్కుంటోంది. మెల్లగా లెక్కపెట్టాడు. నూటఇరవైరూపాయి లున్నాయి. లింగయ్య తృప్తిగా గాలి పీల్చు కున్నాడు. మళ్లీ ఇవి దొంగనోట్లు కావుకదా అనుకున్నాడు. ఇప్పుడు కాఫీబిల్లు యిస్తాంగా, ఇప్పుడే తేలిపోతుంది అనుకున్నాడు. అందులోనుండి ఒక అయిదు రూపాయల నోటు బయటికి తీశాడు. కాఫీ బిల్లు యిచ్చి బయటికి వచ్చాడు. బయట అడుక్కునే ముసలమ్మకు అయిదు నయాపైసలు వేశాడు. బడ్డీకొట్టులో ఒక కారా కిళ్లీ కట్టించుకుని బుగ్గన బిగించాడు. ఇంటివైపు బయలు దేరాడు. మనస్సెంతో వుల్లాసంగా వుంది. భార్య కాంత గుర్తుకువచ్చింది. పాపం అమాయకురాలు అనుకున్నాడు. ప్రొద్దుట పోట్లాట సంగతే మర్చిపోయాడు .... అది కాబట్టి తనతో సంసారం చేస్తోంది. ఏం సంసారంలే, ఒకటి వుంటే ఒకటి వుండని దిక్కుమాలిన సంసారం. దానికి రెండంటే రెండే చీరలు. పాపం వాటితోనే సరిపెట్టు కుంటుంది. తనకి మాత్రం ఎన్ని పంచెలు వుండి ఏడ్చాయి? రెండేగా! కాంత సరయిన తిండిలేక, మంచి గుడ్డలు లేక అలావుంది కాని ఎంత అందగత్తె, ఏం కథ! పెళ్లయిన క్రొత్తలో దొరసానిలాగా వుండేది. అసలు తనలాంటి వాడిని పెళ్ళి చేసుకుందంటేనే తనెంతో ఇదవాలి. తానో, ఎప్పుడూ దానితో పోట్లాట వేసుకుంటాడు. కాంత చాలామంచిది. ఈ డబ్బులో దానికి రెండు చీరలు కొనాలి. పెద్ద పిల్లకు కూడా కొనాలి. దానికి మంచి సమ్మంధం చూసి పెళ్ళిచెయ్యాలి....

• • •

....శ్రావణ శుక్రవారం.

లింగయ్య భార్య కాంతమ్మ ఆరోజు నోము నోచుకుంది. ఇరుగు పొరుగు అమ్మ లక్కలను పేరంటానికి పిలిచింది. వాయనాలు పంచిపెట్టింది. కాంతమ్మ కట్టుకున్న క్రొత్త చీరను చూచి అమ్మలక్కలు అంతా, 'బాగుం దమ్మా. ఎక్కడ కొన్నాడమ్మా మీ ఆయన. ఎంతకు కొన్నాడమ్మా' అని తెగ మెచ్చు కున్నారు. కాంతమ్మ మురిసిపోయింది. లింగయ్య పెద్దకూతురు సిల్కు వోణీ వేసు కుంది. జడగంటలు పెట్టుకుంది.

పేరంటాని కొచ్చిన అమ్మలక్కలంతా ఎవరి దారిన వాళ్ళు పోయారు. లింగయ్య ఆఫీసునుండి యింటికి వచ్చి క్రొత్తచీరలో వున్న భార్యను చూచి పెదాలు తడుపు కున్నాడు.

---

● ఒక కుందేలు, సింహం కాఫీహోటలుకు వెళ్ళాయి. కుందేలు సర్వరేశ్వరుణ్ణి పిలిచి "ఒక పెసరట్టు బాగా రోస్టుచేసి తీసుకురా. అల్లం వద్దు. ఉల్లిపాయలు బాగావెయ్యి." అని ఆర్డరిచ్చింది.

"సరేనండి, ఆయనకేం తెమ్మంటారు?" అని సింహంకేసి చూపిస్తూ అడిగాడు సర్వరు.

"ఆయనకేం వద్దులే" అంది కుందేలు.

"ఏం ఆయనకి ఆకలిగాలేదా?" అని అడిగాడు సర్వరు.

"ఇదుగో మిష్టర్! ఆయనకి ఆకలిగావుంటే నే నిక్కడెందు కుంటాను?" అని కుందేలు జవాబిచ్చింది.

పెద్ద పని వున్నట్టు పడక గదిలోకి నిలిచి భార్య భుజంమీద చేయివేసి. "క్రొత్త చీర నీకెంతగా నప్పింది కాంతా!" అన్నాడు.

కాంత సిగ్గుతో మెలికలు తిరిగింది.

"నిజం కాంతా: చీర రంగు నీ ఒంటి రంగుతో కలిసిపోయింది. ఇప్పుడు నిన్ను వేషంలో చూస్తుంటే క్రొత్తగా పెళ్లైన రోజులు గుర్తుకు వస్తున్నాయి:" అంటూ నడుం చుట్టూ చేతులువేసి దగ్గరకు లాక్కున్నాడు.

"అబ్బ వుండండి - సరేగాని. ఎన్నాళ్ళ నుంచో చీరలు కొనమంటే నాదగ్గర డబ్బు లేదంటే తేను పొమ్మన్నాడు. అడక్కుండానే నెల మధ్యలో నాకు చీరలు కొన్నారు. అమ్మాయికి సిల్కుబట్టలు తెచ్చారు. నోములు నోచుకుంటానంటే డబ్బు యిచ్చారు. ఎక్కడిదండీ మీ కింత [illegible] :"

లింగయ్య మొగం నల్లగా మాడిపోయింది. పెదాలు తడి ఆరిపోయినాయి.

చిన్న పిల్లలాగా సిగ్గుపడుతూ, పొట్టు గుండీలు నవరిస్తూ "నాకు చెప్పరా?" అని మళ్లీ అడిగింది. లింగయ్య భార్య.

"ఎక్కడితో గద్దికరిచానే: ఇప్పుడు ఎందుకా డబ్బు సంగతేనా" నత్తినత్తిగా అన్నాడు. భయాన్ని దాచుకోటానికి భార్యను దగ్గరకు అదుముకున్నాడు. క్రొత్తచీర లింగయ్య మొగానికి తాకి బరబరలాడింది. లింగయ్య గుండెలు దడదడలాయి. క్రొత్తచీర క్రొత్త వాసనకు లింగయ్య తల దిమ్మెక్కింది. తన చేతిలోని భార్యనడుం కొండచిలువలాగా కదిలింది. లింగయ్య నిలువెల్లా వణికిపోయాడు. క్రొత్తచీర సింగారంలో, కాలువప్రక్కన గుడిసెలముందు నిలబడి విటులను పిలిచే బజారు ఆడదిలాగా కనిపించింది లింగయ్య భార్య. లింగయ్యకు. తన చేతుల్లోని భార్యను విదిలించి కొట్టుదామనుకున్నాడు. బ్రతుకు నాయిలు పోసి వంటిమీదచీర వంటికి వేలు కాలిపోయేటట్లు నిప్పంటించుదామనుకున్నాడు. బయటికి గెంటి తలుపులు బిగిద్దామనుకున్నాడు....

"ఏమండి. సినిమాకెళ్ళి చాన్నాళ్ళయిందండీ:" కోటు గుండీలను సవరిస్తూ ముద్దుగా అడిగింది కాంతమ్మ.

'కాఫీకి డబ్బు లిప్పించండి-' బయటికెళ్ళిపోయేవాళ్ళను. కంపెనీ మనుషులు అడిగినట్లనిపించింది లింగయ్యకు.

కాసేపు సినిమాలో గడిపితేగాని తాను మామూలు మనిషి కాలేడు. నీరసంగా. "సరే పద. సినిమాకెళ్ళదాం -' అన్నాడు.

కాంతమ్మ వుషారుగా గబగబా తలుపులన్నీ వేసి వీధి తలుపుకు తాళంవేసింది.

"మరి. అమ్మాయేది?" రిక్షాలో ఇరుక్కుని కూర్చుంటూ అడిగాడు లింగయ్య.

'ఏ గుళ్ళోకి వెళ్ళిందో - తాళం చెవి పక్కింట్లో యిచ్చానులే.'

● ● ●

గుళ్ళోకెళ్ళిన అమ్మాయితో....

గుడిగోపురం నీడవారగా, నందివర్ధనం చెట్టు గుబుర్లచాటున స్థానిక కళాశాలలో పి. యు. సి. వెలగపెట్టున్న స్టూడెంటు కుర్రవాడు—

'ఏం సీతా: ఇవాళ గుమ్మగా తయారయ్యావు - కొత్త సిల్కు వోణి. బిగువు జాకెట్. ఈ పూవుల లంగా-అబ్బో.అబ్బో....

నందివర్ధనం విచ్చుకున్నట్లుగా నవ్వి. "మానాన్న కొనిపెట్టాడు" అంది సీత.

"లంచం పట్టాడా ?"

● ●

అదే సమయంలో -

ఒక స్త్రీ, రెండురోజులక్రితం మున్సిపాలిటీ వాళ్ళు కాలవ ప్రక్కనున్న గుడిసెలను నేలమట్టం చేయగా గుట్టగాపడిన మట్టి దిబ్బల్లో దేనికోసమో వెతుక్కుంటోంది. గొణుక్కుంటోంది. వెక్కివెక్కి ఏడుస్తోంది. తల బాదుకుంటోంది. ఎవరెవరినో తిట్టుతోంది: తన్ను తాను తిట్టుకుంటోంది.

ఆ స్త్రీపేరు కనకం. ఈ గుడిసెల్లో వ్యాపారం చేసుకుని జీవిస్తుంది. నాల్గురోజుల క్రిందట కనకం బందరు వెళ్ళింది. బందర్లో కనకానికి ట్రైనింగు చదువుతున్న చెల్లెలుంది. తనను ఈ లోకమే చెరపనీయ్. తానే చెడనీయ్ - మొత్తానికి తానెలాగూ చెడిపోయింది. తన చెల్లెల్ని తనలాగా చెడిపోనీయకూడదు. నీతిగా. నిజాయితీగా తన పొట్ట తాను పోషించుకునే మార్గాన్ని కల్పించాలి. అందుకనే తాను వళ్ళు అమ్ముకుని నీచంగా జీవిస్తూ. డబ్బును సంపాదిస్తూ. ఆ వచ్చిన డబ్బును ఖర్చు చేయకుండా కడుపు కట్టుకుని దాచుకుంటూ. చెల్లెల్ని టీచరు ట్రైనింగు చదివిస్తోంది.


హాస్టలుకు కట్టటానికి డబ్బు పంపమని వారంరోజుల క్రితం చెల్లెలు వుత్తరం రాసింది. చెల్లెలిని చూచినట్లూవుంటుంది. డబ్బు యిచ్చినట్లూ వుంటుందని తాను దాస్తున్న డబ్బులోంచి కొంతడబ్బు తీసుకుని బందరు. చెల్లెలు దగ్గర కెళ్ళింది.

సాయంత్రం బస్సుదిగి రిక్షాలో వచ్చి చూచేసరికి మామూలుగా వుండే గుడిసెలు లేవు. మనుషులు లేరు. అంతా శ్మశానంలాగా వుంది. కనకం గుండెలు జారిపోయాయి. బడ్డీకొట్టు సత్యం సంగతంతా చెప్పి. కొత్తపాలు పక్కన కాంతం కంపెనీకి వెళ్ళమనిచెప్పాడు.

'ఓర్నీ కాంతం కంపెనీ. నీవూ పాడవ్వా:' అని. కనకం గుండెలు బాదుకుంది. ఆ మట్టిదిబ్బల్లో తానున్న గుడిసేది? మట్టిముంతలో డబ్బు దాచిపెట్టి. ఎవరికీ తెలియకుండా లోపల పెట్టి మన్ను మెత్తిన గోడ ఏది? తన నీచపు బ్రతుకును. చెల్లెలు నీతి బతుకును లోపల దాచిపెట్టి వుంచిన ఆ ముంత ఏది? తన - మానాన్ని. సిగ్గెగ్గులను. రక్తాన్ని. యౌవనాన్ని. ఆరోగ్యాన్ని. అందాన్ని. ఆశలను. చెల్లెలు భవిష్యత్తును నోట్లుగా మార్చుకుని దాచుకున్న ఆ మట్టి ముంతేది? కాలేజీ కుర్రవాడు. ఆఫీసుగుమస్తా. బడిపంతులు. క్రొత్తగా బస్తీకొచ్చిన పల్లెటూరి రైతు. లారీ

● "నీకివ్వడానికి నాదగ్గర చిళ్లపెంకు కూడా లేదోయ్ !"
"ఉన్నా. నాకక్కర్లేదులే"

—ఓగిరాల కృష్ణ. కాకినాడ.



డ్రైవరు. కాఫీహోటల్ సర్వర్. క్షావాడు. ప్రేమ ఫలించని భగ్నప్రేమికుడు. పోలీసు కానిస్టేబిలు. ఇంట్లో సుఖంలేని ని గ్యుడు. వంట్లో సత్తువలేనివాడు. బరితెగించి పెళ్ళాం మీద ఇలా కసిదీర్చుకుందా మను నే దుర దృష్టవంతుడు. కథలు రాసేవాళ్ళు — ఇలా. ఎంతమందో తన్ను పీల్చి. యిచ్చి డబ్బేది? ....ఈ సంవత్సరంతో చెల్లెలు ైనింగు ఆయిపోతుంది. ఎవరికో రెండొంద లంచం పెడితే టీచరమ్మ వుద్యోగం స్తుందట. చెల్లెలు టీచరమ్మయి గొడుగుపుచ కుని బడి కెళ్ళి. బెత్తంపుచ్చుకుని చిన్నపిల్ల చదువు చెప్పుతుంది. ఏమాష్టర్నో ళ్ళిచేసు ంటుంది. చక్కగా కాపురం చేసుకుంటుంది. పిల్లలను కంటుంది. అప్పుడప్పుడు వెళ్ళి ను చూచి వస్తుంది — ఇన్ని ఆశలు. ఇవి కలలు పెట్టుకున్న ఆ డబ్బేది?....చెల్లెలు సంవత్సరం చదువు ఎలా సాగుతుంది? ఎలా వుద్యోగం వస్తుంది? ఎలా టీచరమ్మ అవుతుంది? తనలాగా కాకుండా. ఎలా నీతిగా నిజాయితీగా బ్రతుకుతుంది ...కనకం తల బాదుకుంది. జుట్టు పీక్కుంది. చేతులు కొరుక్కుంది. కన్నీటితో మట్టిదిబ్బలను తడిపింది. కన్నీరు ఆఖరయ్యేవరకు ఏడ్చింది. ఏడవలేనంతవరకు ఏడ్చింది. ఏడ్వలేక సొమ్మసిల్లింది....

లింగయ్యా ఎక్కిన రిక్షా వంతెనదాటి. మలుపు తిరిగి సినిమాహాలువైపు పరుగెత్తుతోంది. రిక్షానంతా శాంతమ్మ ఆక్రమించుకుంది. లింగయ్యా ఇరుక్కుని కూర్చున్నాడు. భార్య కట్టుకున్న క్రొత్తచీర వంటినంతా బరబర రాసుకుంటోంది. లింగయ్యా గుండెలు దడదడలాడుతున్నాయ్. మొగమంతా చెమట ధారలు కట్టింది. భార్య. పమిటచెంగుతో మొగం తుడుచుకున్నాడు. కొత్తచీర వాసన. లింగయ్యకు కడుపులో దేవినట్టయింది.

"ఇదివరకు ఇవన్నీ యిండ్లు వుండేవి కదండీ?" భార్య కాలవగట్టువైపు చూపించి అడుగుతోంది.

లింగయ్యా భార్య చూపించిన వైపు చూశాడు. మట్టిదిబ్బలు - మట్టిముంత - నూటఇరవై రూపాయిలు - శ్రావణ శుక్రవారం నోములు - భార్యకు క్రొత్తచీర - కూతురుకు సిల్కుబట్టలు - తన క్రొత్తపంచె- కొత్త సినిమా - క్రొత్తచీరకే మూరికే మురిసిపోయే భార్య....కొత్తచీర వెగటువాసన.... లింగయ్యా కళ్ళు మూసుకున్నాడు. హాలు ముందు. దీపాల వెలుగులో. భార్య మోచేతి పోటుకుగాని కళ్ళు తెరవలేదు. □□□